సంసారంలో చికాకుల్ని ఓపిగ్గా స్థైర్యంతో యజమాని ఎదుర్కోకపోతే అతనివల్లన ఎందరివో జీవితాలు ఇరువైపులా వెలిగించిన కొవ్వొత్తిలా అవుతాయి.

# నిన్ను నీవు ప్రశ్నించుకో!

దేవరాజు రవి



'ఏవమ్మా ఇందిరమ్మ తల్లీ.... ఇంకా ఎంతసేపు కూర్చుంటావ్? దిగవమ్మా దిగూ.... నీ పేషనొచ్చిపింది....'

"లెండి బాబూ.... శోభన్‌బాబుగారూ.... నిల్చుండిపోయారు.. ఏదీ బాబూ నాయుడు గారూ.. కాస్త సర్దండి.. శోభన్‌బాబు గారు కూర్చుంటారు...."

".... ఏవిటండీ ఇదీ.... అర్ధరూపాయి టిక్కెట్టుకి పది రూపాయల నోటా...."

కండక్టర్ ఇందుగలడందులేడని. బస్సు ఈ కొసనుంచి ఆ కొసవరకూ అణువణువునా తానై తిరిగేస్తున్నాడు.

అడుగు పెట్టడానికైనా జాగా లేక పోయినా, మరో అరవై మందిని అతి సునాయాసంగా లోపలి కెక్కించగల సమర్థుడా కండక్టరు.

సినిమా హీరో హీరోయిన్ల పేర్లు స్టూడెంటు కుర్రాళ్ళకు, అమ్మాయిలకు తగిలిస్తూ, వాళ్ళని హుషారెక్కిస్తూ, బస్సెక్కిస్తూంటాడు. అందుకే ఎంత కష్టమైనా, ఎవరూ బాధపడరు.

బస్సంతా ఇంత రద్దీగా, గొడవ గొడవగా వున్నా, అసలు తాను బస్సులో కూర్చున్నాననే సంగతినే మరిచిపోయి కళ్ళు మూసుకుని, తదేకంగా ఆలోచిస్తున్నాడు సీతాపతి,

అతని పేరు సీతాపతైనా, అతని భార్య పేరు మట్టుకు సీత కాదు, లక్ష్మి. ఆమె ఎప్పుడూ అంటూంటుంది – "మీ పేరు లక్ష్మిపతి అని ఎందుకు మార్చుకోకూడదూ" అని.

ఈ ఇరవై ఏళ్ళ సంసారం తర్వాత, ఇన్ని అనుభవాల భవనాలు దాటేక, ఇప్పుడు తనపేరు సీతాపతైతేనేం? గౌరీపతైతేనేం? ఏదో ఒక పన్నాసి పేరు.

బతుక్కర్థం లేదనిపిస్తుంది అతనికి. అసలు తన లాంటి వాళ్ళు ఎందుకు బతకాలి? ఏవిటి సాధించాలని?

ఉదయం లేవడం, లేచింది మొదలు సంసార తాపత్రయం. తనకంటే ముందే లేస్తుంది లక్ష్మి.

పెళ్ళయిన కొత్తలో ముద్దబంతి పువ్వులా, ముద్దుగా, బొద్దుగా, సౌమ్యంగా, హుషారుగా వుండే లక్ష్మి – ఇప్పుడెందుకిలా తయారైందో?

మనుషుల్తో మాట్లాడినట్టే, కుక్కల్తోనూ, పిల్లుల్తోనూ, చెట్టూ చేమల్తోనూ, గడగడ మాట్లాడేస్తూ ఒకటే రొద చేస్తుంది.

"....అప్పమ్మింకా రాలేదా? ఆ వెధవ ముండ ఎందుకొస్తుందీ....దానికి నేనంటే ఓ లెఖ్ఖా, జమా? మొన్న పండక్కి ఓ బూరెముక్క తక్కువైందిట....రోజూ అదే నస....ఛీఛీ....అదిగో, ఆ పొరిగింటాళ్ళ కుక్కముండ కాబోలు. తెల్లారేసరికి వాళ్ళ ఆడపిల్లల్లాగే, ఈ ముండ కూడా వీధిని పడుతుంది....ఎక్కడ ఏం వుంచినా, పుసుక్కున మూతి పెట్టేస్తుంది. నీకెన్ని సార్లు చెప్పానే రావద్దని....ఫో....వెధవ ముండా అని....! ష్ష్....ఏం కాకులమ్మా. నల్లగా ఇనుప ముక్కులూ అవీనూ.... చెంచాలు, నేతిగిన్నెలూ బతక నివ్వవ్ కదా....ఇంతంత లావు ముక్కుల్తోనూ ఎత్తుకుపోయి, సరిగా చూసి చూసి, ఏ నూతిలోనో, పక్కవీధిలోనో పడేస్తాయి....ఈ సారి రా....హూత్ కాకీ అనిపిస్తాను .... అబ్బబ్బ....అందరికీ శత్రువునైపోయాను కదా....ఈ చెట్టొకటి కదా అడ్డుగా! ఇంటిమధ్య అంగణంలో కొబ్బరిచెట్టేవిటీ? ఎక్కడన్నా విన్నామా-కన్నామా? వాళ్ళ నాయనమ్మ ముద్దుగా వేస్తే, వాళ్ళ తాతగారు దాన్ని పెంచి పెద్ద చేశారట. ఆ కాయలు తలమీద పడితే


ప్రజాతంత్ర అందించే వినూత్న కానుక

తెలుగు పత్రికారంగంలో మరో కొత్త ప్రయోగం

# విజేత

విశిష్ట మాస పత్రిక

ఉత్తమశ్రేణి నవలలతో, కథలతో, కవితలతో, వ్యాసాలతో దీపావళి సంచికగా నవంబరు 1వ తేదీకే విడుదల!

1/8 డెమీ సైజు * 200 పేజీలు * 3 రూపాయలు

ప్రాతినిధ్యం లేనిచోట్ల కాపీకి ఆరు రూపాయల చొ॥న ధరావతు కట్టగలవారికి ఏజన్సీ ఇవ్వబడుతుంది.

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్,

'విజేత'

5–4–482, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్-500 001.

# ప్రాణం - అవసానం

పంచభూతాల కలయిక ప్రాణ
మగును
వాని విడిపోవుటయె అవసాన
మగును

ఉర్దూమూలం : బిక్ బస్త్

అనువాదం : డాక్టర్ దాశరథి

ఇంకేమన్నా వుందా? కపాల మోక్షమే! తిన్నగా కైలాసానికి ఒకటేదారి. ఎండా కాలం రాత్రుళ్ళు ఈ చెట్టుకిందే పక్కేసి పడుకుంటారు. ఆ మగ మహారాజు. ఏ అర్ధరాత్రి ఏ ఆర్తనాదం వినిపిస్తుందో అని ఆ నాలుగు నెలలూ, గుండెలు ఇలా వుంటాయి. ఒసేయ్ లతా.... ఇంకా బాత్రూంలో జలకాలేనా? తొందరగా తెవలవే! ఏడీ.... ఈ శంకరంగాడూ? వీడొకడు కింకరంలా తయారై, వూరి తగాదాలన్నీ ఇంటిచూరుకే వేలాడదీస్తాడు. ఇంకా లేచుండడు. ఏ రెండో ఆటకో దయచేసివుంటాడు! చూడుఇంతౌతున్నా ఆ మారాజు.... అదంతా నిద్రేనేవిటి.... నాకు తెలీదా మహానుభావా.. ఇరవై ఏళ్ళ విఖార్పయిన అనుభవం.. అంతా దొంగనిద్రే.. మెలకువగానే కళ్ళు మూసుకుని.. అంతా నటన.." ఇలా ఎంతకీ తెవిలి దావవ్ ఆ డైలాగులు.

ఒక్కరోజు ప్రశాంతంగా తెల్లవారిందని లేదుకదా! శంకరం చదువు సంధ్యల సంగతెలావున్నా, ఈ మధ్యేవరో సంధ్య అనే అమ్మాయి వెంటపడ్డాడట. అదో కంప్లైంటు. సర్ది చెప్పేసరికి సహం ప్రాణం పోయింది.

ఇక లత సంగతి తీసుకుంటే. తండ్రినై వుండీ ఇలా ఆలోచించడం ఏం బావుందని మీరనుకుంటే నేనేం చెప్పలేనుగానీ, నిజాన్ని సరిగ్గా ఆలోచించడంలో తప్పేవుంది?

పక్కింటి ఆడపిల్లలు ఎప్పుడూ వూరి మీదే వుంటారనే లక్ష్మి తన కూతురు లత గురించి ఆలోచించదేం?

సైపు కంటుంది. కుట్టు కంటుంది, ఫ్రెండింట్లో పేరంటం అంటుంది. ఏదో ఒక పేరుతో, ఇంటి పట్టున ఓ క్షణం వుండదుకదా! ఒక్కపని వేలేసి ముట్టుకోదు కదా!

ఓ రోజు నేను లతని విలేకానని ఎంత దండకం చదివింది లక్ష్మి.

"ఎందుకలా వయసొచ్చిన పిల్లమీద కేకలేస్తారు? మీ ఇంట్లోనే పడివుంటుందనుకున్నారా? పెళ్ళయితే, వెళ్ళిపోయే పిల్లమీద ఎందు కంతంత కేకలు?....ఓ ముద్దా ముచ్చటా? ఏం తీరుస్తున్నామనీ పిల్లలికి? మెళ్ళో ఒంటి పేట గొలుసు, చేతికి చెరొక అరతులం గాజు, చెవులకి రింగులూ- ఇవేగా మనం పెట్టినవి! ఒక్కసారి చుట్టూవున్న ప్రపంచాన్ని కళ్ళుతెరిచి చూడరాదా? ఆడపిల్లలు ఎన్నెన్ని నగల్తో ఛెంగుఛెంగున తిరుగుతున్నారో తెలుస్తుంది. పెళ్ళయాక, ఆడదాని బతుకు బానిస బతుకే. నన్ను చూస్తే చాలదా?.... ఇప్పుడన్నా దాన్ని కొంత హాయిగా గాలి పీల్చుకోనివ్వండి...."

ఒక్క ముక్కకీ, ఓ పేజీ డైలాగు చెప్పి,నా నోరు మూయించింది. అందుకే అంటారు - అరిచే నోటికి, కరిచే వాటికి కొంత దూరంగా వుండడం మంచిదని!

మెడలో తులం గొలుసు, చేతికి తులం గాజులు, చెవులకి తులం రింగులు- ఇవి చాలా తక్కువనే ఆలోచించిందిగానీ, అదీ లేకుండా కేవలం టోపి మెడతో, మట్టి గాజుల్తో తిరిగే ఆడపిల్లలు ఎందరున్నారో ఆలోచించదేం?

ఇంట్లో ఖర్చు వెచ్చాల విషయం తీసుకుంటే అంతా 'అడేజావ్- బడేజావ్'లా సాగుతుంది. వాళ్ళ తాతగారెవరో, పూర్వం ఓ జమిందారు దగ్గర దివాన్‌గా పని చేశారట. ఆ దర్జా ఇంకా పోగాలేదు- రెండు రోజుల కొకసారి మైసూరుపాకో కోవా బిళ్ళలో తీపి బూందీవో ఏదో ఒకటి చెయ్యడం మానదుకదా!

"పిల్లలు నోరారా అడిగినప్పుడు లేదనడానికి, వాడి తల్లి మనసండీ! మీలా శిల కాదు. అయితే ఔతుంది. మనకెంత మందని ఒక ఆడ, ఒక మగ అంతేకదా! ఆమాత్రం చేసుకోమా?" ఇదీ ఆమె జవాబు.

రైటే. వచ్చే రాబడి కూడా ఆలోచించాలికదా! బడిపంతులు రాబడి ఎవరికి తెలియదని? ముద్దు ముచ్చట్లు తీరాలని, కొవ్వొత్తికి రెండు వైపులా ఎవరైనా వెలిగించుకుంటారా? ఎలా చెప్పి, లక్ష్మిని తోవలోకి తెచ్చుకోవాలో?....

"ఆ.... ఎవరు బాబూ ముఖలింగం.... దిగాలి.... దిగాలి...."

"నేనూ.... ముఖలింగాన్ని.... ఇక్కడ దిగను. బుడితిలో దిగుతాను." అన్నాడు ఎవరో తలపాగా పాసింజెర్ కండక్టర్‌తో.

"మీ పేరు ముఖలింగవా బాబూ? నేనన్నది, ముఖలింగం క్షేత్రం వచ్చింది. ఎవరేనా దిగుతారేమో అని! మీరు బుడితిలోనే


ఉచితము! ఉచితము!

**తెల్లమచ్చలు**

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి, వివరాలకు.

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

కొత్త రూపకల్పన
హోం సినిమా ప్రొజెక్టరు

మీరు మీ కుటుంబం, స్నేహితులు సినిమా హాళ్ళలో మాదిరిగానే రంగుల బొమ్మలు తెరపై



కదలటం, డాన్సింగ్, యాక్టింగ్ అన్నీ చూడగలరు. (35mm. ఫిలిమ్ ఉపయోగించాలి.) అది ఎలక్ట్రిసిటీ లేదా టార్చి బ్యాటరీపై నడపవచ్చును. 50 గజాల ఫిలిం & ఇలస్ట్రేటెడ్ ఆపరేషన్ ఉచితం. చిన్న సైజు ధర రు. 40/-లు, మరియు పోస్టేజి రు. 10/- రిఫైన్ స్క్రీన్ రు. 5/- అదనంగా ప్రతి గజం ఫిలిం 25 పైసలు.

ఆరు షాట్ల పిస్తోలు
(లైసెన్సు అవసరం లేదు)

రష్యన్ మోడల్ ఆటోమేటిక్ పిస్టల్‌తో దొంగలు, క్రూరమృగముల బారి నుండి మిమ్ము కాపాడుకోండి. డ్రామా, సర్కస్ ఆటవారికి మంచి ఉపయోగకరమైనది. 100 షాట్లు ఉచి



తం. ధర నెం. 555 రు. 16-50. డీలక్స్ (నెం. 777) రు. 22/50. 50 షాట్ల మోడల్ (888) రు. 35/50 & (999) రు. 40/50. బెల్టుతో క్రోమ్ లెదర్ కేస్(Sup)రు. 10/-లు అదనంగా ప్రతి వందషాట్లు రు. 2/-. పోస్టేజి రు. 6/50. ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి. ప్రతి ఆర్డరుకు అడ్వాన్సుగా నగదు మనియార్డరు ద్వారా పంపండి.

STAR TRADING Co.,
Chhapeti, ALIGARH (U. P.)

దిగుదురుగానిలెండి...." వెటకారంగా అన్నాడు కండక్టర్.

తను దిగాల్సిన "ముఖలింగ క్షేత్రం" రావడంతో ఆలోచనలకు ఆనకట్ట కట్టి దిగి పోయేడు సీతాపతి.

* * *

క్షేత్ర దర్శనం చేసుకుని, శ్రీముఖ లింగేశ్వరుణ్ని మనసారా సేవించుకుని, తీరిగ్గా ప్రసాదం తీసుకుంటున్నాడు సీతాపతి. ఇంతలో.

"ఎవరూ...రావుడా! ఎప్పుడొచ్చావురా! ఎక్కడుంటున్నావ్? ఎన్నేళ్లైంది నిన్ను





# అమృతాంజన్

శక్తివంతమయిన బాధానివారిణి




# అనోలియమ్

జలుబుకి సున్నితమయిన మందు




అమృతాంజన్
శక్తివంతమయినది. తల నొప్పులు, వెన్ను నొప్పులు, కండరాల నొప్పులు, బెణుకులు మరియు జలుబుల మంచి శీఘ్రంగా ఉపశమనం కలిగించడానికి దానిలో పది శ్రేష్ఠమైన ఔషధాలు వున్నాయి.

అనోలియమ్ జలుబులకి, దగ్గులకి పొర్కదోయుతుంది. సున్నితమయిన చర్మాలకోసము అది ప్రత్యేకంగా తయారుచేయబడింది. మీ ఇంట్లో వాటిని ఎప్పుడూ అందుబాటులో వుంచుకోండి.

అమృతాంజన్ మరియు అనోలియమ్ — ఇంటింటా అవసరమయిన నమ్మకమయిన దివ్య ఔషధములు.

అమృతాంజన్ లిమిటెడ్.
80 సంవత్సరాలకు పైగా నమ్మకమయిన గృహ ఔషధములను తయారుచేస్తున్నవారు.



ఆంధ్ర అసోసియేషన్ లక్నోవారి ఆధ్వర్యంలో శ్రీ పీసపాటివారి గ్రూపు ప్రదర్శించిన "కురుక్షేత్రం" లో విశ్వరూప సందర్శన సన్నివేశం

చూపి...." అనే పలకరింపుతో అవతలి వ్యక్తిని తేరిపారి చూసి,

"ఎవరదీ.... ఈశ్వరుడా? ఇదేవిటీ ఇలా అకాల వర్షం? రా రా.... కూర్చో" అరుగుమీదే కాస్త జరిగి, జాగా ఇచ్చాడు సీతాపతి.


సీతాపతిని చిన్నప్పుడు స్నేహితులు, సీత మొగుడా- అనీ, రావుడూ అనీ- పిలిచేవారు. ఈ ఈశ్వరుడి అసలు పేరు కాశీపతి. అతడివి. పశుగణాధిపా అనీ, ఈశ్వరా- అనీ పిలిచేవారు. ఆ రోజులు మదిలో మెదలగా, ఇద్దరూ చాలా ఆనందంగా, ఆప్యాయంగా కబుర్లాడుకున్నారు.

"ఏరా.... ఎలావుంది నీ సంసారం, పిల్లలూ గట్రా...." అడిగేడు కాశీపతి.

మౌనంగా వుండిపోయాడు సీతాపతి.

"ఏరా.... అంత మూగవైపోయావ్? ఏమన్నా అవాంఛనీయ...."

"....అసలు పెళ్ళే మగాడికి అవాంఛనీయ సంఘటనరా! అంతకన్న ఇంకా ఏం కావాలేం? ఇప్పుడు నాకు ఇద్దరు సంతానం. ఒక ఆడ, ఒక మగ. ఇక మా ఆవిడ లక్ష్మి. మా సంసారం...." మొదలుపెట్టి, అన్నీ వివరంగా వివరించాడు.




"....వెధవ ఇల్లూ, వెధవ సంసారమున్నూ. జందెం, తెంపుకుని, ఎక్కడికేనా పారిపోవాలని వుందిరా. ఇందిరా ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకుడి బతుకై పోయిందనుకో; ఎలా మా ఇంటిని ఓ కొలిక్కి తీసుకు రాగలనో....అసలా నమ్మకం నాకు లేదనుకో.... సర్లే.... నా బాధలకేంగానీ, నీ సంగతి చెప్పావుకావేం? ఎంతమంది పిల్లలు....?" అగేడు సీతాపతి.

"నాకు ఒక్కడే కొడుకు. పోస్టుగ్రాడ్యుయేటు చేశాడు. ఈ మధ్యనే ఓ ప్రైవేటు కంపెనీలో ఎనిమిది వందల జీతంలో ప్రవేశించాడు. కలకత్తాలో వుంటున్నాడు. ఇప్పుడు నేను ఒంటరిగా వుంటున్నాను. ఇల్లు అమ్మేసి నేనూ వాడి దగ్గరికే వెళ్ళిపోదామనుకుంటున్నాను...." అన్నాడు కాశీపతి.

"అదేవిటది? మీ ఆవిడో...."

"లేదు...."

"....అంటే...."

"అంటే, పోయింది. తన బాధ్యత నెరవేర్చి, నన్నొంటరివిచేసి వెళ్ళిపోయింది.."

"అయామ్ సారీరా....భార్యలేని జీవితం చాలా...."

"....సుఖం సుమా! ఇంతకు క్రితమే అన్నావుకదా! వెధవ సంసారం - వెధవ ఇల్లు అని- పెళ్ళాం పోరు పడ్డం మహా బాధస్మా...."

"అలా అనకు అందరు ఆడవాళ్ళూ ఒక్కలాగే వుంటారా?"

"వుండరు. రైట్. పరిస్థితుల ప్రభావం వల్ల కొందరు మారిపోతారు. ఆ పరిస్థితులు చక్కబడితే, తిరిగి వాళ్ళే దార్లోకి వస్తారు.... భార్య లేని లోటు. ఆ బాధ - నీ కెలా తెలుస్తాయ్?

గలగల వాగుతుందని, పిల్లల్ని బాగా ముద్దు చేసిందని, సంసారం నడపడంలో నీతో సహకరించడం లేదని- నువ్వు బాధపడుతున్నావేగాని, ఆమెను సరిగా నువ్వే నాడేనా అర్థం చేసుకున్నావా? సౌమ్యంగా పలకరించావా! ఆమె మీద పెరిగిన కోపం నిన్ను ఆలోచనా రహితుణ్ణి చేసింది. ఇక ఆమెలోను, సంసారంలోను, నీకు లోపాలు తప్ప ఇంకేమీ కనబడ్డంలేదు.

భార్యాభర్తలు ఒకరికొకరు తోడూనీడగా వుండాలి. మనసు విప్పి మాట్లాడుకోవాలి. పరిస్థితుల్ని కూలంకషంగా చర్చించుకోవాలి.

నీ ఆర్జన, కుటుంబ ఖర్చులు, లత పెళ్ళి, శంకరం చదువు, వాడి భవిష్యత్తు ఇవన్నీ నీకేనా సమస్యలు? ఆమెకు కాదా?

ప్రతి విషయాన్నీ మగవాడు అణుచుకో గలిగినంత ధీరోధాత్తంగా, గంభీరంగా, ఆడవాళ్ళు ఇముడ్చుకోలేరు. వాళ్ళవి చాలా సున్నితమైన మనసులు, వాళ్ళ శరీరాల్లాగే! ఏ చిన్న సంఘటననీ వారు తట్టుకోలేరు. ఒకవేళ తట్టుకున్నా, ఏదో ఓ రోజు ఆ కుండ బద్దలవక మానదు. ఇహ అక్కణ్ణుంచీ రణగొణధ్వనే!

మరి అప్పుడే మగవాడు సర్దుకుని సంసారాన్ని చక్కబెట్టుకోవాలి. అన్నీ సక్రమంగా వుండి, జీవితం నడిచిన విస్తరైతే ఏం వుంది బ్రతుకులో?

సమస్యలు రావాలి. సుఖాలు, దుఃఖాలు, బాధలు, బాధ్యతలు ఒకదానితో ఒకటి పోటీగా వచ్చి చుట్టముట్టాలి. అన్నిటినీ ఛేదించి, అధిగమించి, బయటపడ్డమే మగతనం.

వేళ్ళమీద లెక్కించదగ్గ ఏకొద్దిమందో తప్ప, మిగతా అంతా, మనలాంటి సమస్యలతో కొట్టుకుంటున్నవారే!

"నేనే ఎక్కువ బాధలతో మునిగి వున్నాను. నా పెళ్ళామే రాకాసి. నాకున్న కష్టాలు ఈ భూప్రపంచంలో ఇంకెవరికీ వుండవ్" ఇది ప్రతి వాడూ అనేమాటే! గానీ ప్రశాంతంగా ఆలోచించి, లోపం ఎక్కడుందో అక్కడ సరిచెయ్యాలి. గిన్నెకు కన్నం పడితే, గిన్నెంతా మాట్లు వేస్తామా? చిల్లు వెతికి, బాగుచేయిస్తాం.

కొందరాడవాళ్ళు కాస్త ఎక్కువగానే మాట్లాడతారు. మీ ఆవిడ జంతు జాలాల్తోనూ. చెట్టు చేమల్తోనూ కూడా మాట్లాడుతుందని అన్నావ్. ఔనా?

నువ్వు ఎప్పుడైనా ఆవిడతో సరదాగా మాట్లాడేవా. నీ బాధ్యతలు, వాటిపై నువ్వు వేసుకున్న పథకాలు, రాబడి, ఖర్చులు—ఇవన్నీ ఏనాడైనా ఆవిడతో సుముఖంగా కూర్చుని చర్చించావా? ఆమె అర్థం చేసుకోవటం లేదనీ, దుబారా చేస్తోందనీ బాధపడుతున్నావే గానీ— "ఆమెకు నేను సరిగా ఏ విషయమన్నా వివరించి చెప్పానా?" అని. నిన్ను నీవు ప్రశ్నించుకున్నావా ఏనాడైనా?

చెప్పవల్సిన తీరులో చెప్తే. ఇవ్వవలసిన శిక్షణ ఇస్తే, మానవుడికి క్రూర మృగాలే దాసోహమంటాయ్. మరి తోటి మనిషి సహకరించదూ? అందునా, భార్య!!

పిల్లలతో కుటుంబ బాధ్యతలు చెప్పకూడదనీ, వారి భవిష్యత్తు పాడైపోతుందని, చాలామంది తలిదండ్రులు, ఎంతో గుంభనంగా ప్రవర్తిస్తుంటారు. అది చాలా తప్పంటాను. వయసొచ్చి, బుద్ధి పెరిగిన పిల్లల్ని ఇంకా పసిపిల్లల్లా చూడ్డమే పెద్ద తప్పు.

కూర్చోబెట్టి మంచి చెడ్డలు వారితో చర్చించాలి. బోధపరచాలి. బాధ్యతాయుతంగా ప్రవర్తించేట్టు చెయ్యాలి. అంతే గాని విసుగు, కోపం పెంచుకోవడంగాని, ప్రేమా, పసితనం అని లాలించడంగాని చేస్తే, ఆ తల్లిదండ్రులకన్న పెద్ద శత్రువులు ఆ పిల్లలకు మరి వుండరు.

ఇలా అంటున్నానని కాదుగానీ, నువ్వు జాగర్తగా ఆలోచించు. నీ భార్యతో నువ్వు చెప్పవలసినవి, వివరించవలసినవి, నీ కిష్టంలేనివి— ఇవన్నీ, సౌమ్యంగా, చక్కగా చెప్పు. తప్పకుండా నీతో సహకరిస్తుంది.

పరిస్థితులనే చిక్కని, మనమే ఓపిగ్గా విప్పుకోవాలి. లేకపోతే, ఇంత అందమైన రంగురంగుల దారం. పాడై, ముక్కలై, పెంటకుప్ప చేరుతుంది.... అదిగో - మా బస్సు వస్తున్నట్టుంది.... వెళ్ళొస్తాను.... ఆ.... అన్నట్టు - ఈ పవిత్ర దేవాలయంలో మనమొకమాట అనుకుందామా.. మా ప్రకాశానికి – మీ లలితకి– చేస్తే ఎలా వుంటుంది? ఇదిగో నా అడ్రస్...అమ్మాయి ఫొటో పంపు...వీలుచూసుకుని, నువ్వూ మీ ఆవిడా కలిపి ఓ సారి రండి....వస్తానూ... అంటూ వచ్చిన బస్సు ఆదరా బాదరా ఎక్కేశాడు కాశీపతి.

బస్సు కదిలేవరకూ తదేకంగా చూస్తున్న సీతాపతి మనస్సు ఎంతో తేలికైపోయింది. ★




# ఉప్పొంగి పొంగే శక్తి!




పెరిగే పిల్లలు ఎంతసేపో, ఎంతెంతసేపో ఆడుకునే శక్తి ఉంది. ఆశక్తి యొక్క రహస్యం ఏమిటో తెలుసా? నిజంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ అన్ని వయసుల వారికి తగిన పోషణనిచ్చే టానిక్ ఆల్బో-సాంగ్. దీనిలో ఉన్న ఖనిజాలతోనూ, మూలికల సారంతోనూ ఆహారాన్ని అనుబంధంగా పనిచేస్తుంది.

# ఆల్బో-సాంగ్

శీఘ్రశక్తిని, శక్తిని పెంపొందిస్తుంది.

కుటుంబానికంతటికోసం ఎకానమీ ప్యాక్ కావాలని మీడీలర్‌ని అడగండి

జె. అండ్ జె. డిషేన్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్-500 001

డిపోలు: బొంబాయి . ఢిల్లీ . కాన్పూర్